

# హైదరాబాద్ వార్త

# బస్సుల ఫిట్‌నెస్ పరీక్షల్లో జాప్యం

## తెరుచుకున్న స్కూళ్లు.. కాలేజీలు

### స్కూల్ బస్సులపై ఆర్టీఏ కొరఢా




హైదరాబాద్, జూన్ 12 ప్రభాతవార్త : స్కూళ్లు, కాలేజీలు తెరుచుకున్నాయి. ప్రతి ఏటా విద్యా సంస్థల ప్రారంభానికి ముందు బస్సుల ఫిట్‌నెస్ పరీక్ష నిర్వహించడంలో జాప్యం జరుగుతోంది. స్కూళ్లు, ఇంజినీరింగ్ కాలేజీలు తదితర విద్యాసంస్థల్లో చదువుకొనే విద్యార్థుల రవాణా సదుపాయం కోసం సుమారు 10వేలకు పైగా బస్సులు ఉన్నాయి. నిత్యం లక్షలాది మంది ఈ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం కాలం చెల్లిన బస్సులపై ప్రత్యే క తనిఖీలు చేపట్టినప్పటికీ.. ఇంకా కొన్ని చోట్ల 15 ఏళ్లు దాటిన వాహనాలు ఉన్నట్లు సమాచారం. కొంత మంది మోటారు వాహన తనిఖీ అధికారులు నిర్వహించే నామమాత్రపు తనిఖీలతో కాలం చెల్లినవి కూడా యథేచ్ఛగా రోడ్డెక్కుతున్నాయి. మరోవైపు సామర్థ్యం లేని బస్సులకు సైతం ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కాగా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ప్రతి ఏటా ఎక్కడో ఒక చోట బస్సులు ప్రమాదానికి గురవుతూనే ఉన్నాయి. బస్సుల నిర్వహణలో విద్యాసంస్థల నిర్లక్ష్యం, డ్రైవర్ల అజాగ్రత్త, అటెండర్లు లేకపోవడం వంటి కారణాలతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

కాగా, స్కూల్స్ ప్రారంభమైన నేపథ్యంలో నగర వ్యాప్తంగా స్కూల్ బస్సులపై రవాణా శాఖ అధికా రులు దాడులు నిర్వహించారు. నిబం ధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేశారు. రాజేంద్రనగర్‌లో మూడు బస్సు లను అధికారులు సీజ్ చేశారు. విద్యార్థు లను తరలించే బస్సులపై రవాణా అధికారులు సీరియస్‌గా వ్యవహరిస్తు న్నారు. వనస్థలిపురంలో స్కూల్ బస్సులపై తనిఖీ చేసిన ఆర్టీఏ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 2 బస్సులను సీజ్ చేశారు. అలాగే ప్రైవేటు పాఠశాలల బస్సులను విస్తృతంగా ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఫిట్ నెస్, ఇన్స్యూరెన్స్, పర్మి ట్, పొల్యూషన్, బస్సు నడుపుతున్న డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, బస్సులో ఫైర్ కిట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లను అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎల్బీనగర్‌లో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ బస్సును సీజ్ చేశారు రవాణా శాఖ అధికారులు. ఫిట్నెస్ అయిపోయినా విద్యార్థులను తీసుకువెళ్తున్నట్లు గుర్తించారు. రవాణా శాఖ పదేపదే హెచ్చరించినా ప్రైవేటు విద్యాసంస్థల తీరు మారడం లేదు. దీంతో ఇప్పటికే పలు ప్రైవేటు స్కూల్ బస్సులు నిబంధనలు ఉల్లంఘించడంతో సీజ్ చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన ఆరు బస్సులను రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారులు సీజ్ చేశారు. బస్సుల ఫిట్‌నెస్ విషయంలో నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఆర్టీఏఅధికారులు వెల్లడించారు. ప్రైవేటు పాఠశా లలు, కళాశాలలు తప్పకుండా రూల్స్ ప్రకారం నడుచుకోవాలని హెచ్చరిస్తున్నారు.

# మాదాపూర్ హోటల్‌లో పేలిన గ్యాస్ సిలిండర్లు

**మూడు దుకాణాలకు అంటుకున్న మంటలు ❖ తప్పిన పెనుప్రమాదం**



మంటలను అదుపుచేస్తున్న ఫైర్ సిబ్బంది

గచ్చిబౌలి, జూన్ 12 ప్రభాతవార్త : వంట గ్యాస్ సిలిండర్లు హైటెకొసిటీలో పెనుప్రమాదాన్ని సృష్టించాయి. ఓ హోటల్‌లో ఉన్న గ్యాస్ సిలిండర్లు ఒక్కసారిగా పేలిపోవడంతో స్థానికంగా ఉన్న మూడు దుకాణాలకు మంటలు అంటుకున్నాయి. సిలిండర్లు ఉన్న హోటల్‌తో పాటు పక్కనే ఉన్న కూరగాయల దుకాణం, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్, కొబ్బరి బోండాల దుకాణంకు మంటలు అంటుకొని ప్రమాదాన్ని స ృష్టించాయి. కాగా మద్యాహ్నం సమయం కావడంతో దుకాణాల్లో ప్రజలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ అగ్నిప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం కలుగకపోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు మాదాపూర్ పోలీసుల కథనం ప్రకారం... హైటెకొసిటీ పరిధిలోని మాదాపూర్ సాయినగర్‌లో గల ప్రధాన రహదారికి ఆనుకొని సూర్యనారాయణ టిఫిన్ సెంటర్ ఉంది. సోమవారం మద్యాహ్నం 1గంట సమయంలో టిఫిన్ సెంటర్‌లోని కేబుల్ వైర్లు, ఎల్రక్టికల్ వైర్లు కలుసుకోవడంతో మంటలు చెలరేగాయి. మంటలు హోటల్ మొత్తం వ్యాపించి గ్యాస్ సిలిండర్లకు అంటుకోవడంతో రెండు సిలిండర్లు బ్లాస్ట్ అయ్యాయి. దీంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించి టిఫిన్ సెంటర్ పక్కనే ఉన్న కూరగాయల దుకాణం, కొబ్బరి బొండాల దుకాణంకు అంటుకున్నాయి. దీంతో స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో రెండు ఫైర్ ఇంజన్లతో సంఘటనా స్థలికి చేరుకున్న మాదాపూర్ స్టేషన్ అధికారులు, మాదాపూర్ పోలీసులు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మద్యాహ్న సమయం కావడంతో టిఫిన్ సెంటర్‌తో పాటు కూరగాయాల దుకాణంలో కస్టమర్లు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మంటలను పూర్తిగా అదుపు చేసిన ఫైర్ అధికారులు అగ్నిప్రమాదంలో దాదాపు 3లక్షల ఆస్థినష్టం సంభవించిందని తెలిపారు. ఈమేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.




2కె రన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు, (ఇన్‌సెట్‌లో) మంత్రులు మహమూద్‌అలీ, శ్రీనివాస్‌గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, సినీనటి శ్రీలీల

# ఉత్సాహంగా తెలంగాణ 2కె రన్

హైదరాబాద్, జూన్ 12 ప్రభాతవార్త : తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నగరంలో తెలంగాణ రన్‌ను ఘనంగా నిర్వహించారు. సోమవారం నెక్లెస్‌రోడ్డులో నిర్వహించిన 'తెలంగాణ రన్'లో పెద్దఎత్తున యువతీ యువకులు తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ రన్‌కు ముఖ్యఅతిథులుగా మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్, ఎమ్మెల్యే దానం నాగేందర్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, క్రీడాకారులు నికత్ జరీన్, ఈషా సింగ్, గాయకులు మంగ్లీ, రామ్ మిర్యాల, సినీ నటి శ్రీలీల పాల్గన్నారు. వేలాదిగా పాల్గొన్న ఈ 2కే రన్‌లో సింగర్స్ మంగ్లీ, రామ్‌లు తమ పాటలతో రన్నర్లలో హుషారు నింపారు.



హోంమంత్రికి మొక్కను అందజేస్తున్న డిజిపి

# బడిగంట మోగె..

**తొలిరోజు విద్యార్థుల హాజరు తక్కువే..**





హైదరాబాద్, జూన్ 12,ప్రభాతవార్త: గ్రేటర్ వ్యాప్తంగా సోమవారం స్కూళ్లు ప్రారంభమయ్యాయి. దాదాపు రెండునెలల వేసవి సెలవుల అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా తరగతులకు హాజరయ్యారు. ప్రభుత్వ ,ప్రైవేట్ స్కూళ్ల ముందు విద్యార్థులు, తల్లిదండ్రులతో సందడి వాతావరణం నెలకొంది. పలు గవర్నమెంట్ స్కూళ్లలో విద్యార్థులే కాసుల్లోకి బల్లకు మోసుకున్నారు. స్కూల్ గేట్లు తీస్తుకనిపించారు. హైదరాబాద్ జిల్లాలోని 691 ప్రభుత్వ స్కూళ్లలో లక్ష 18,500మంది చదువుతుండగా.. మొదటిరోజు 45వేలమంది మాత్రమే వాచ్చారని విద్యాశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మరికొన్ని రోజులపాటు సెలవులు పొడగించాలన్న వినతిని విద్యాశాఖ అంగీకరించలేదు.



ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, జెజీబివి పాఠశాలలన్నీ తిరిగి తెరుచుకు న్నాయి. అయితే తొలిరోజు విద్యార్థులు మాత్రం నామమాత్రంగానే స్కూళ్లకు చేరారు. పలు వురు తల్లిదండ్రులు విద్యార్థులకు పాఠశాలలకు తీసుకువచ్చారు. తాజాగా స్కూళ్లు ప్రారంభమైన తరగతుల్లో బెంచీలు కరువయ్యాయి. బెంచీలపై పట్టిన దుమ్మును విద్యార్థులతోనే దులిపిస్తున్నారు. పాఠశాల ప్రాంగణం లో ఉంటే చెత్తాచెదా రాన్ని విద్యార్థులతో క్లీన్ చేపిస్తున్నారు. గ్రేటర్‌ని ప్రైవేట్ స్కూళ్లలో ఈఏడాది కూడా ఫీజు దోపిడీ కనొసాగుతూనే ఉంది. ప్రత్యేక చట్టం తీసుకువచ్చి ఫీజుల నియంత్రిస్తామని, ప్రభుత్వం పలుమార్లు ప్రకటించినప్పటికీ.. ఈవిద్యాసంవత్సరం కూడా అమల్లోకి రాలేదు. ఫలితంగా పలు ప్రైవేట్ పాఠశాలలు 10నుంచి 40శాతం ఫీజుల పెంచేశాయి.

# బల్కంపేట ఎల్లమ్మ వార్షికోత్సవాలకు ప్రత్యేక బస్సులు : ఈడి వెంకటేశ్వర్లు



బల్కంపేట ఎల్లమ్మ వార్షికోత్సవ వేడుకల గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఆర్టీసి ఈడి వెంకటేశ్వర్లు, ఆర్.ఎం.సి.హెచ్.వెంకన్న

కంటోన్మెంట్, జూన్12 ప్రభాతవార్త: గ్రేటర్‌లోని సనత్ నగర్ నియోజకవర్గంలో ప్రసిద్దిగాంచిన బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నగర నలుమూలల నుంచి ప్రత్యేక బసు ్సలను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ జెబిఎస్‌లోని ఈడి కార్యాలయంలో ఈ నెల 19,20వ తేదీలలో బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రవాణా శాఖ మంత్రి పువ్వాల అజయ్ కుమార్, ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఎం.డి.సజ్జనార్‌ల అదేశాల మేరకు బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆశీసు ్సలతో భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఆర్టీసి ప్రయాణం – శుభప్రదంతో ప్రయాణికులను వారి వారి గమ్య స్థానాలకు ఎసురక్షితంగా చేర్చుందుకు ప్రత్యేక బసు ్సలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు ప్రవైట్ వాహనాలను ఆ శ్రయించకుండా ఆర్టీసి బస్ సర్వీస్‌లను సద్వినియోగం చేసుకోవాలనా ్నరు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సి.హెచ్.వెంకన్న, డిప్యూటీ ఆర్.ఎం. అపర్ణ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఒయు నుంచి ఫీవర్ ఆస్పత్రి వరకు ఉత్సాహంగా '2కె రన్'



ఒయు గేట్ వద్ద 2కె రన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, జూన్ 12 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో 2కె రన్ జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి నల్లకుంట పీవర్ హాస్పిటల్ చౌరస్తా వరకు ఉత్సాహంగా 2కె రన్ కొనసాగింది. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు సిఎం కెసిఆర్ ఆశయాలకు అద్దం పడుతూ తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములై ఉన్నామంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ 2కె రన్ తెలంగాణ ఆకాంక్షలకు అద్దం పడుతోందన్నారు. తెలంగాణ కీర్తి పతాకాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకువెళ్లిందని పేర్కొన్నారు. తెలంగాణ సాధనతో సిఎం కెసిఆర్ తన బాధ్యతను వదిలి పెట్టలేదని, ప్రజలు కోరుకున్న బంగారు తెలంగాణ సాధించే వరకు ఆయన పట్టుదలగా పనిచేస్తూనే ఉన్నారని చెప్పారు. అందరం కలిసికట్టుగా సిఎం కెసిఆర్ లక్ష్య సాధనకు కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, జిహెచ్‌ఎంసి డిఎంసి వేణుగోపాల్, యుసిడి డైరెక్టర్ రజిత, ఎఎంహెచ్‌వో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణానగర్ పార్కు సుందరీకరణ పనులు ప్రారంభం**

గోల్నాక డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ పార్కు సుందరీకరణ పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. 23లక్షల వ్యయంతో ఈ సుందరీకరణ పనులను చేపడుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్తీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ కృష్ణానగర్ పార్కులో ప్రజలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా రకరకాల మొక్కలు నాటడం, వాకింగ్ ట్రాక్, నీటి సౌకర్యం, కొత్తగా బెంచీలు, పెయింటింగ్ టైల్స్ వేయడం, పిల్లకు క్రీడా సాధనాలు వంటి వాటితో పాటు విద్యుత్ దీపాలు, పటిష్టమైన ఆర్చ్ గేట్, పార్కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించనున్నామని తెలిపారు. స్థానిక యువత కోరినట్లుగా ఇక్కడ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బోనాలకు కావాల్సిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేస్తాం

**జోనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్**



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ నామా సామ్రాట్ అశోక్

చాంద్రాయణగుట్ట, జూన్ 12 ప్రభాతవార్త : రానున్న ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలకు పాతబస్తీలో అన్ని అమ్మవారి ఆలయాల వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఉత్సవాలు ప్రారంభానికి ముందే సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ నామా సామ్రాట్ అశోక్ తెలిపారు. రానున్న ఆషాడమాస బోనాల జాతర ఉత్సవా లను పురస్కరించుకొని చాంద్రాయణగుట్ట నర్కిపూల్ బాగ్‌లోని జోనల్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం ఆయన భాగ్యనగర్ శ్రీ మహంకాళి బోనాల జాతర ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్య క్షులు ఆలె భాస్కర్‌రాజ్‌తో పాటు పలు ఆలయాల కమిటీ ప్రతినిధులు, అధికారులతో ఆలయాల వద్ద నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సి న పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్ మాట్లాడుతూ పాతనగరంలో వచ్చే నెల జూలై 7వ తేది నుండి ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాలకు ఆలయాల వద్ద చేపట్టాల్సి న పనులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పటేల్ సాహసంతో తెలంగాణకు నిజాం పాలన నుంచి విముక్తి

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ● మల్కాజిగిరి సర్దార్‌పటేల్‌నగర్‌లో 'ఉక్కు మనిషి' విగ్రహం ప్రారంభం**



పటేల్ విగ్రహాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మల్కాజిగిరి, 12 జూన్ ప్రభాతవార్త : సూర్యచంద్రులు ఉన్నంతవరకు తెలంగాణ గడ్డ సర్దార్ వల్లభాయ్ పటేల్ ను మర్చిపోదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి సర్దార్ పటేల్‌నగర్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్థానిక కార్పొరేటర్ శ్రవణ్, కాలనీ వాసులు సహకారంతో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పటేల్ సాహసం వల్ల నిజాం పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. మల్కాజ్‌గిరి అంటే దేశ భక్తికి, జాతీయ భావానికి ప్రతిరూపమని కొనియాడారు. అలాంటిచోట సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం ఆవిష్కరించడం గర్వ కారణమన్నారు. తెలంగాణకు, సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు విడదీయరాని బంధం ఉందన్నారు. పటేల్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం వల్లే తెలంగాణకు నిజాం పాలన నుంచి స్వతంత్రం వచ్చిందన, ఇ మిలిటరీ యాక్షన్ ద్వారా నిజాం రాజును మెడలు వంచి.. ఆయనను గడగడలాడించి... ఇక్కడ త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన వ్యక్తి సర్దార్ పటేల్ అని కొనియాడారు. దేశమంతా స్వతంత్ర్య సంబరాలు జరుపుకుంటుంటే.. తెలంగాణలో మాత్రం ఆ సమయంలో నిజాం పాలన ఉందని, దేశానికి స్వతంత్ర్యం వచ్చిన 13 నెలల తర్వాత 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందని, స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లు అయిన తెలంగాణలో విమోచన దినోత్సవం జరగలేదని, అమిత్ షా ఆధ్వర్యంలో అధికారికంగా 75 ఏళ్ల తర్వాత మొదటిసారి హైదరాబాద్‌లో విమోచన దినోత్సవాన్ని జరుపుకున్నామని, ఆనాటి రజాకార్ల వారసత్వంగా ఉన్న మజ్లిస్ పార్టీ కీలు బొమ్మ పార్టీలు తెలంగాణను పరిపాలించాయి.. అందుకే తెలంగాణలో అధికారికంగా ఉత్సవాలు జరుపుకోలేదన్నారు. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకున్నామని, వల్లభాయ్ పటేల్ విగ్రహం చూసినప్పుడు దేశం, త్రివర్ణపతాకం గుర్తుకు రావాలని, అలాగే నిజాం అరాచకాలు గుర్తుకు రావాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# సాలార్‌జంగ్ మ్యూజియంలో జానపద ఆదివాసి అపురూప కళాఖండాల ప్రదర్శన



మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ ఛీప్ సెక్రటరీ అర్వింద్ కుమార్ సాలార్‌జంగ్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న దృశ్యం

చార్మినార్, జూన్ 12ప్రభాతవార్త : హైదరాబాద్ నగరానికి చెందిన ఆచార్య జయధీర్ తిరుమల రావు నలభై ఐదు సంవత్సరాలు పాటు సేకరించిన జానపద, ఆదివాసి అపురూప కళఖండాలను సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. సాలార్‌జంగ్ మ్యూజియం, మినిస్ట్రీ ఆఫ్ కల్చరల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాల సంయక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక అద్య కళా ప్రదర్శనను రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ ఛీప్ సెక్రటరీ అర్విండ్ కుమార్ సోమవారం సాలార్ జంగ్ మ్యూజియంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన ఎంతో అద్భుతంగా ఉందని, ఒకే వ్యక్తి వేలాది కళాఖండాలను సేకరించటం గొప్ప విషయమని తెలిపారు. ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావును ఆయన అభినంధించారు. ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ నలభై ఐదు సంవత్సరాలు పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఆదివాసుల జీవనానికి సబంధించిన పలు రకాల వస్తువులు, దేవతల రూపాలు, నెమలి ఫించాలు, లోహాలతో తయారు చేసిన విగ్రహాలతో 21 వేల కళాఖండాలను సేకరించానని తెలిపారు. సాలార్‌జంగ్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన ఇరవై రోజుల పాటు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ నాగేందర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి మార్కెట్ అభివృద్ధికి ఆమోదం తెలిపిన చైర్‌పర్సన్


బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు సమావేశంలో చైర్‌పర్సన్ హారిక,డైరెక్టర్లు

కంటోన్మెంట్,జూన్ 12 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు సమావేశంలో పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మార్కెట్ చైర్‌పర్సన్ హారిక ఆనంద్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో 80 లక్షల వ్యయంతో మారె ్కట్ యార్డులో అభివృద్ధి పనులను చేపట్టేందుకు వ్యవసాయ సంచాలకుల కు ఏక గ్రీవ తీర్మాణం చేసి తీర్మాణ రిపోర్ట్‌ను పంపించారు. బోయిన్‌పల్లి మారె ్కట్‌ను భరత్ నగర్ ప్రత్యే ్యక మార్కెట్ విభజించేందుకు మారె ్కట్ కమిటీ ఆస్థులు, ఉదో ్యగులను విభజించుటకు తీర్మాణం జరిగింది. బోయిన్‌పల్లి మార్కెట్‌లో 38 మంది ఉద్యోగులలో 31 మంది ఉదో ్యగులు బోయిన్‌పల్లిలో పనిచేయుటకు,7 మంది ఉద్యోగులు భరత్ నగర్ మార్కెట్‌లో పనిచేయుటకు తీర్మాణించారు. అదే విధంగా 20 మంది సెక్యురిటీ గార్డ్‌లలో 16 మంది బోయిన్‌పల్లి, 4 మంది కూకట్‌పల్లి మార్కెట్‌కు పనిచేయుటకు నిర్ణయించడం జరిగింది. అదే విధంగా రూ.2.83 పై చిలుకు నిల్వను రూ.1.90 కోట్లు బోయిన్‌పల్లికి రూ. 97 లక్షలు,కూకట్‌పల్లి మార్కెట్‌కు నిల్వ బడ్జెట్‌ను కెటాయించినట్లు తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి, మారె ్కట్ యార్డు గ్రేడ్ -1 కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, డైరెక్టర్లు బండి రామక్రిష్ణ, మీనా భాస్కర్,దేవులపల్లి శ్రీనివాస్, బత్తుల నారాయణ, ఎం.గిరిధర్,డి.శ్రీనివాస్ గౌడ్, షేక్ నయీమ్, సుషాంత్‌రెడి ్డ, బి.భాస్కర్, జవహర్‌లాల్, ఎస్.ప్రభాకర్,గౌతమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పులలో కూరకుపోయిన రాష్టానికి దశాబ్ధి ఉత్సవాలు అవసరమా?

**టి-జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం డిమాండ్**

సైఫాబాద్, జూన్ 12 ప్రభాతవార్త: పోరాడి సాధించుకుని మిగుల బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్స వాల పేరిట కోట్లాది రూపాయలు ఖర్చుచేయడం సిగ్గుచేటని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి (టి-జెఏసి) చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం విమర్శించారు. విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసి, ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో నిరుద్యోగ యువత అల్లాడి పోతున్నదని, పండించిన దాన్యాన్ని అమ్ముకోలేని స్ధితిలో దాన్యం కుప్పలపైనే ప్రాణాలను వదులుతున్న రైతులను అదుకోకుండా, ఫార్మ కంపెనీల పేరుతో హరిత వనాల పేరుతో ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. మరోక ప్రక్క పాత భవనాలను కూలగోడుతూ అనవసరంగా కొత్త భవనాలు నిర్మిస్తూ అవసరం లేనివాటిపై వేల కోట్లు వృదా చేస్తూ తెలంగాణ ఆర్ధిక స్ధితిని చిన్నాభిన్నం చేస్తున్నదని ఆరోపించారు. తన కుటుంబం బాగుపడితే దానిని తెలంగాణ కుటుంబాలు బాగుపడ్డట్టు గ్లోబల్ ప్రచారం చేస్తూ నిరంతరం అబద్దాలు చెప్పి, చెప్పి ఆవే నిజాలని ప్రజలను నమ్మిస్తూ మోసపూరిత పాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. దశాబ్ధి ఉత్స వాలకు ప్రభుత్వం ఎంత ఖర్చుచేస్తున్నదో ?, ప్రజలకు తెలియజేయాలని, అభివృద్ధి పేరిట ఈ 9 సంవత్స రాల కాలంలో ప్రభుత్వం ఎంత అప్పు చేసింది, ఒక్కొక్క తలపైన ఎంత అప్పు పడిందో తెలియజేస్తూ ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని ఇటికాల పురుషోత్తం డిమాండ్ చేశారు.

## ప్రతి ఏటా బస్తీ వాసులు ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం

**కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**


ఓల్డ్‌మడ్ ఫోర్ట్ లో తెలంగాణా దశాబ్ది ఉత్సవాల్లో కేక్ కట్ చేస్తున్న జంపన

బేగంపేట జూన్ 12,ప్రభాతవార్త : ప్రతి ఏటా కంటోన్మెంట్ నియోజకవర్గం పరి ధిలోని మూడవ వార్డు మడ్ ఫోర్డ్‌లో బస్తీ వాసులు ఉత్స వాలు నిర్వహించడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు.ఆదివారం రాత్రి జరిగిన ఈ వేడుకలలో జంపనతో పాటు బీజేపీ మహాకాళీ జిల్లా అధికార ప్రతినిధి బిఎన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణా కోసం పోరాటం తరువాత ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని,అప్పటి నుంచి ఈ బస్తీ వాసులు ప్రతి ఏటా క్రమం తప్పకుండా వేడుకలు నిర్వహిం చుకుంటున్నారని,ఈ ఏడాది కూడా (దశాబ్ది) వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఓల్డ్‌మడ్ ఫోర్డ్ బస్తీలో తన హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.బస్తీ వాసులకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,వారి ప్రతి విషయంలో అండగా నిలుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,అజీజుద్దీన్, కుమార్, స్వర్ణలత,ముజావుద్దీన్, వినోద్‌కుమార్,అజయ్,స్వప్న,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ పెంచిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**ఓల్డ్‌బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం**

బేగంపేట జూన్ 12,ప్రభాతవార్త : దివ్యాంగుల పెన్షన్ ను రూ 3,116ల నుంచి రూ 4,116లకు పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఓల్డ్‌బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా సోమవారం ఓల్డ్‌బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చిత్ర పటాలకు ముద్దం స్థానిక మహిళలు, యువకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ గౌడ్,కర్రె జంగయ్య,ఎజాజ్,మన్నె ఉదయ్ యాదవ్, డివిజన్ ప్రశిడెంట్ ఇర్ఫాన్,జనరల్ సెక్రటరీ హరినాథ్,మహిళా ప్రశిడెంట్ లలిత,గడ్డం నర్సి ంగ్ రావు,జాంగీర్,మట్టి శ్రీనివాస్,బుర్రి యాదగిరి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 50లక్షల రూపాయల నిధులతో అల్లంతోట బాయి పార్కు అభివృద్ది: ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట జూన్ 12,ప్రభాతవార్త : అల్లంతోట బాయి లోని పార్కును సుమారు 50లక్షల రూపాయలతో అభివృద్ది చేయాలని ఎమ్మెల్యే మాధవరం అధికారులను ఆదేశించారు.ఈ మేరకు ఆయన ఫోన్ లో ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలియజేసారు.పార్కుకు ప్రస్తుతం ఉన్న ప్రహరీ నిర్మాణాన్ని మరింత ఎత్తు పెంచాలని,ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని,షటిల్ కోర్టు,స్కేటింగ్ ట్రాక్‌లను ఆధునీకరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆగస్టు నాటికి పార్కు పనులు పూర్తి కావాలని అప్పుడు తాను మరో సారి వచ్చి ప్రారంభిస్తానని ఎమ్మెల్యే మాధవరం చెప్పారు.ఈ సందర్భంగా స్థానికంగా ఉంటున్న సీనియర్ సిటిజన్స్ ఎమ్మెల్యేను కలిసి పార్కును అభివృద్ది చేయాలని కోరడంతో మాధవరం పై విధంగా స్పందించారు.

## 'గాంధీనగర్ వార్డు కార్యాలయం' ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, జూన్ 12 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ పరిధిలోని చిక్కడపల్లి మున్సి పల్ మార్కె ట్ పక్కనే ఉన్న కృష్ణపత్రిక స్థలంలో వార్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే అందరికి ఆమోదయోగ్యంగా ఉంటుందని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా కృష్ణపత్రిక కార్యాలయం ఉన్న స్థలాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, నగర బిజెపి నేత ఎ.వినయకుమార్, జిహెచ్ఎంసి డీఈ గీత,అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో కలిసి పరిశీలించారు. వార్డు కార్యాలయం ఏర్పాటు విషయంలో ప్రజావ్యతిరేక అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని ఈ స్థలాన్ని పరిశీలించాలని కోరారు. ఈ భవనంలో కొద్దిపాటి మరమ్మత్తులు చేస్తే భవనం వార్డు కార్యాలయానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.



## 2కె రన్‌లో ఎమ్మెల్యే మైనంపల్లి

అల్వాల్, జూన్ 12 ప్రభాతవార్త: దశాబ్ధి ఉత్స వాల్లో భాగంగా సైబరాబాద్ పోలీసులు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె రన్‌ను ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. గోల్నాక అల్వాల్ నుంచి ప్రారంభమైన రన్ ఓల్డ్ అల్వాల్ లోని ఫుట్‌బాల్ గ్రౌండ్ వద్ద ముగిసింది. పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పౌరులు రన్‌లో పాలు పంచుకున్నారు. బంగారు తెలంగాణా రాష్ట్ర సాధనలో పోలీసు శాఖది కీలక పాత్రని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ గంగాధర్, ఎస్ ఐలు భాస్కర్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా టీచర్స్ తీర్చిదిద్దాలి


విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 12 ప్రభాతవార్త: దేశ భవిష్యత్తు భారత భావిపౌరులైన విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, విద్యార్థులు ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహ లక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, మన సంస్కృతి, సంప్రదాయాలు ముఖ్యమని వీటిని అలవరుచుకోవాలని, ఎనాటికి మరువరాదని సూచించారు. పాఠశాల ల పునఃప్రా రంభోత్స వాన్ని పురస్కరించుకుని సోమవారం హిమాయత్‌నగర్‌లోని సెయింట్ పీటర్స్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్, బుక్స్, స్కూల్ డ్రస్‌లు పంపిణి చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులపై టీచర్లు, తల్లిదండ్రులు ఎక్కువగా దృష్టి పెటి ్ట ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఇఒ ఎం.విజయలక్ష్మి, డిప్యూటి ఐఓఎస్ ఎస్.లక్ష్మణ్‌సింగ్, హైదర్‌గూడ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, పీటర్స్ కాంప్లెక్స్ హెచ్ఎం దుర్గారాణి, ఎన్.సౌజన్య, ఉజ్మా ఆఫ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐకి రుద్రాక్ష మల్లేష్ రాజీనామా

హైదరాబాద్, జూన్ 12 ప్రభాతవార్త: సిపిఐ హైద రాబాద్ జిల్లా సమితి కార్యవర్గ సభ్యుడు రుద్రాక్ష మల్లేష్ తన పదవికి సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు జిల్లా కార్యదర్శికి రాజీనామా లేఖను పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. పార్టీలో తనకు కొంతమంది వ్యతిరేకంగా వ్యవహ రిస్తున్నందుకు, తనకు జరిగిన అవమానాన్ని తట్టు కోలేక రాజీనామా చేశానన్నారు. 1998 నుంచి పార్టీ లో పనిచేస్తున్నానని, ఆటో రిక్షా డ్రైవర్స్ యూని యన్ హైదరాబాద్ జిల్లాకు ప్రధాన కార్యదర్శిగా 9 సంవత్స రాలు పనిచేయడం జరిగిందని, ఆటో డ్రైవర్లందరిని ఒకతాటిపైకి తీసుకువచ్చానని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు టెక్స్ట్‌బుక్స్,యూనిఫాంలు అందజేసిన టీఎన్

బేగంపేట జూన్ 12,ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులు అంటే తన కెంతో ఇష్టమని,వారిలో కష్టపడే తత్వం ఎక్కువగా ఉంటుందని,బోయిన్ పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ అన్నారు.సోమవారం కంటోన్మెంట్ నియోజక వర్గం రసూల్‌పురా గన్ బజార్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన ఒకటి నుంచి ఐదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ స్కూల్ యూనిఫాంలను అందజేసారు.ప్రతి ఒక్కరూ వారికి తోచిన విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు సహాయం చేయాలని టీఎన్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరక్టర్ దేవళ్ల పల్లి శ్యాంరెడ్డి,నర్సి ంహ,వాహబ్, ఉస్మాన్, సురేష్,ప్రవీణ్,పాఠశాల ప్రధానో పాధ్యా యుడు గణేష్, టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో విషయంలో రాజీ ప్రసక్తే లేదు

**ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్**


గుడిమల్కాపూర్ బాలాజీనగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

మెహిదీపట్నం, జూన్ 12, ప్రభాతవార్త : కార్వాన్ నియో జకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్థానిక ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది నిధులను విడుదల చేయించి అభివృద్ధి చేస్తున్న ఘనత మజ్లిస్ పార్టీకే దక్కుతుందన్నారు. సోమవారం గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్‌లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులు డ్రైనేజీ, వర్షపు నీరు, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెల్లడంతో వెంట ఉన్న సంబంధిత శాఖల అధికారులతో సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండ తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గుడిమల్కాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నానని తెలిపారు. అత్యధికంగా నిధులను ఖర్చు చేస్తూ అభివృద్ధి చేస్తున్నానన్నారు. బాలాజీనగర్‌లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులను కోరారు. ఆయన వెంట గుడిమల్కాపూర్ సిఐ రవి, స్థానిక నాయకులు వై. అనీల్‌చారి, మల్లిఖార్జున్, సామ సురేందర్‌రెడ్డి, వెంకటేష్, సంతోష్ కాలనీ వాసులు లక్ష్మణ్, నరసింహారెడ్డి, బాబూరావు, సురేష్‌చారి, చంద్రయ్య, కిషన్‌సింగ్, మనోహర్, రాజు, రఘువీర్, రమేష్‌లు ఉన్నారు.

## అన్ని డివిజన్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే మాధవరం


బేగంపేట డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట జూన్ 12,ప్రభాత వార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కల్సి ఐసీఐసీఐ బ్యాంకు ఏటీఎం వద్ద 20లక్షలతో సీసీ రోడ్లు లేయింగ్,శ్యాంలాల్ బిల్డింగ్ బస్తీ దవాఖానా దగ్గర 83లక్షలతో సీసీ రోడ్లు లేయింగ్,అల్లంతోట బావి ఫ్యాంథ లూన్స్ పక్కన 66లక్షలతో సీసీ రోడ్లు లేయింగ్ మొత్తం కోటి 69లక్షల రూపాయల విలువైన అభివృద్ది పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లను అభి వృద్ధి పథంలోకి తీసికెళ్లేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఎంతో సహకరిస్తున్నారని,అలాగే బేగంపేట వాసుల దశాబ్దాల కల శ్మశాన వాటికను ఇటీవలే ప్రారంభించుకున్నామన్నారు. అక్కడక్కడా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు టి.శ్రీహరి,నాయకులు డివిజన్ అధ్యక్షులు పొన్నబోయిన సురేష్ యాదవ్,రాజయ్య, జనరల్ సెక్రటరీ నరేష్,సీనియర్ నాయకులు సి.సత్యనారాయణ,యాదగిరిగౌడ్, గోవింద్,బంగారి శ్రీను పాల్గొన్నారు.

## బాలలకు పనివద్దు.. చదువే ముద్దు

**ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్**

ధర్నాచౌక్, జూన్ 12, ప్రభాతవార్త: బాలలకు పని వద్దు చదువే ముద్దు అని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. సోమవారం ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినం సందర్భంగా ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్, నవభారత, ప్రకృతి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లోని మొరం బొంద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సదస్సు నిర్వహించారు. బాల కార్మిక నిర్మూలన కోసం వారం రోజుల పాటు ప్రభుఉత్వ పాఠశాలలో, స్లమ్ ఏరియాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు కథలు, గొప్ప మానవతా విలువలు కలిగిన నాయకుల చరిత్ర పుస్తకాలు, పోషకాహారం అందచేశారు. ప్రభు త్వాలు, స్వచ్ఛంధ సంస్థలు బాల కార్మిక వ్యవస్థను అంతం చేయటానికి కలసి రావా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణవేణి, ప్రిన్స్‌పాల్ వై.విజయ, ఉపాధ్యాయురాలు ఏ.రమాదేవి పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని యువకుడు మృతి

ఎల్.బి.నగర్, మే 12 ప్రభాతవార్త : ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్మాన్‌ఘాట్ చౌరస్తాలో సోమవారం ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ద్విచక్ర వాహనాన్ని ఇబ్రహీంపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో శివ(20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇద్దరు యువకులకు గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. శివ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## ఈటెల రాజేందర్‌ను కలిసిన బిజెపి నేతలు

అల్వాల్, జూన్ 12 ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ నేత ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను అల్వాల్‌కు చెందిన పార్టీ నేతలు సోమవారం కలిసా రు. రాష్ట్ర స్థాయిలో పార్టీ పరంగా ఉన్న తమై న పదవి అదిరోహించనున్నారనే సమాచారంతో పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండుగుల వెంక టేష్ నేతృత్వంలో నేతలు కార్యకర్తలు ముందుగానే ఆయనను సన్మానించారు. ఈటెల నేతృత్వంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు మల్లిఖార్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్ట అభివృద్ధికి నిరంతరం కృషి : లింగాని ప్రసన్న శ్రీనివాస్


అడ్డగుట్ట బి -సెక్షన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న

అడ్డగుట్ట, జూన్ 12 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమ స్యలను దశల వారిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. సోమవారం అడ్డగుట్ట బి-సెక ్షన్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్డు, మెట ్ల దారి పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా లింగాని మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహాయ సహకారాలతో అడ్డగుట్ట డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో ్ల కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమా ణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని సంబంధిత ఇంజనీర్లకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జిహెచ్ఎంసి ఏఈ విశ్వతేజ, బిఆర్ఎస్ నాయకులు సత్తయ్య గౌడ్, మనోహర్, వసంత, మహ్మద్, నర్సి ంగ్, దేవ య్య, గౌస్, హరి, లక్ష్మి, రామస్వామి పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి మంత్రి సొంత నిధులు


మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు హారతి పడుతున్న స్థానిక మహిళలు

సికింద్రాబాద్, జూన్ 12 ప్రభాతవార్త: దేశాలయాల అభివృద్ధికి తవంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం బన్సీలాల్‌పేట్ డివిజన్ భోలక్‌పూర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన వ్యక్తిగత నిధులు రూ. 10 లక్షలతో చేపట్టనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాయలం పున: నిర్మాణ పనులను శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ముందుగా మంత్రికి స్థానిక మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలి కారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ హేమలత, మాజీ కార్పొరేటర్ సావిత్రి, పద్మారావునగర్ బీఆర్ ఎస్ ఇంచార్జి పవన్‌కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్‌రాజు, మహేష్, శ్రీకాంత్‌రెడ్డి, ఆల య కమిటీ సభ్యులు గురుమూర్తి, జనార్దన్, జహం గీర్, యశోద, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిది

నాంపల్లి, జూన్ 12 ప్రభాతవార్త : ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్స వాన్ని పురస్కరించుకొని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సి న బాధ్యత ప్రతీ ఒక్కరి పనని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చరమగీత పాడాలని, బాలకార్మికులను బంధ విముక్తులను చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం ప్రారంభించిన మన ఊరు మన బడి కార్యక్రమం అభినందించదగినదని, ఈరోజు నుండి పాఠశాలలు ప్రారంభమయ్యాయి కనుక వెంటనే ప్రభుత్వం పాఠశాలల మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బాలల హక్కులను కాలరాయకుండా వారి బంగారు బాల్యానికి విద్యనందించాల్సి న గురుతర బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. తల్లిదండ్రులకు సామాజిక రక్షణతోపాటు ఆర్థిక భరోసా కల్పించినప్పుడే బాలకార్మిక వ్యవస్థ సమూలంగా రూపుమాపబడుతుందని ఆయన స్పష్టం చేశారు. చిన్నారి విద్యార్థులు చదువు ద్వారా జ్ఞానసంపదను పెంచుకోవాలని, తద్వారానే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. బాలల చట్టాలు పకడ్బందీగా అమలు చేయాల్సి న బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని, బాలల హక్కులను ఉల్లంఘిస్తే కఠినంగా శిక్షించాలని సుభాష్‌చంద్రబోస్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బాలల హక్కుల ప్రజావేదిక గత 16 సంవత్స రాలుగా బాల్య వివాహ నిర్మూలన, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషిచేస్తుందని తెలిపారు. చివరిగా బాలల చదువు భవితకు వెలుగు అనే పునాది వేద్దామని పిలుపునిస్తూ బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్స వాన్ని అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు చంద్రబోస్ విశదీకరించారు.

## తెలంగాణను అన్ని రంగాలలో తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌దే

**కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్**


2కె రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద, సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్‌రవీంద్ర

కుత్బుల్లాపూర్, జూన్ 12 ప్రభాతవార్త : తెలంగాణను అన్ని రంగాలలో తీర్చిదిద్దిన ఘనత కేవలం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుదేనని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. తెలంగాణ దశాబ్దిఉత్స వాలను పురస్కరించుకుని జీడిమెట్ల పోలీసులు, జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ మున్సి పల్ గ్రౌండ్స్‌నుండి ఐడిపిఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన 2కె రన్‌కు ఆయన సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్‌రవింద్ర, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ మమత, ఉపకమిషనర్లు మంగతాయారు, ప్రశాంతిలతోపాటు కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా సిటీ నటులు విశ్వక్సేన్, నందితాస్వేతతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా శాసనసభ్యులు కె.పి.వివేకా నంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో ఘనణీయమైన అభివృద్ధి సాధించిందన్నారు.సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవింద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతన నిస్తూ సుమారు తొమ్మిదివేల సిసి కెమెరాలను ఏర్పాటుచేసి నిరంతరం పోలీసుశాఖ అప్రమత్తంగాపనిచేస్తుందన్నారు. గ్రేటర్‌హైరాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ మమత మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ది సాధించి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. టాలివుడ్ తారలు నందితా స్వేత, అశ్విన్‌సేన్‌లతోపాటు నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలాగోపాల్‌రెడ్డి, బాలానగర్ డిసిపి శ్రీనివాస్‌రావు, రంగారెడ్డి జిల్లా డిసిపి సందీప్‌రావు , బాలానగర్ ఎసిపి గంగారామ్, సిఐ పవన్‌లు 2కెరన్ నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ విజయోత్స వ వేడుకలకు సంబందించిన పాటలతో , ఆటలతో రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 2కె రన్‌కు సంబందించి బెలూన్లను ఎగురవేసి తెలంగాణ దశాబ్ది ఉత్స వాలకు సంబందించిన నినాదాలను పెద్దఎత్తున నిర్వహించారు. గతంలో తెలంగాణ యాస, బాష కేవలం నవ్వుకునేందుకు మాత్రమే వాడేవారని ప్రస్తుతం ఒక గొప్ప ఉన్నత విలువలతో కూడిన బాషగా మారిందని గర్వంగా చెబుతుతామన్నారు.సమావేశంలో తెల్లపావు రాలను ఎగురవేసి రన్‌కు వచ్చిన యువత కేరింతల మధ్య 2కెరన్‌ను అత్యంత ఉత్సా హంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్, మజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్‌లతోపాటు నిజాంపేట్ మున్సి పల్ కమిషనర్ , రామకృష్ణారావు, కార్పొరేటర్లు, సర్కిల్ పరిధిలోని గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిళ్ల ఉపకమిషనర్లు ప్రశాంతి, మంగతాయారు లతోపాటు తెలంగాణ అభిమానులు, ప్రజలు రన్‌లో పాల్గొని తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## తెలంగాణ మత్స్య శాఖ మహిళలను ప్రోత్సహించడం అభినందనీయం

చిక్కడపల్లి, జూన్ 12 ప్రభాతవార్త: తెలంగాణ మత్స్య శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఆదాయవనరులను కల్పించాలనే ఉద్దేశ్యంతో ఫిష్‌ఫుడ్ ఫెస్టివెల్ ఏర్పాటు చేసి ప్రోత్స హించడం అభినందనీయమని మత్స్య మహిళా సహకార సంఘం మాజీ ఛైర్మన్ పొప్పుపద్మ అన్నారు. మూడు రోజుల పాటు నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఫిష్‌ఫుడ్ ఫెస్టివెల్‌లో మహిళలకు ప్రోత్స హించినందుకు సోమవారం మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యా, హైదరాబాద్ జిల్లా మత్స్య అధికారి ఎం.చరితలకు కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు.

## రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు: ఎమ్మెల్యే ముఠాగోపాల్


ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న వెంకటస్వామిగౌడ్, సాగర్‌రెడ్డి, సత్తయ్యగౌడ్

చిక్కడపల్లి, జూన్ 12 ప్రభాతవార్త: శంకర్‌మఠ్ కూరగాయల మార్కె ట్, స్మార్ట్ మార్ట్ నుంచి శ్రీరామ్‌నగర్ బస్తీ వరకు జరుగుతున్న రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి త్వరలోనే ప్రజలకు అందుబాటు లోకి తెస్తానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం ఆదర్శ వెల్ఫేర్ అసోసియేషన్ (పద్మాకాలనీ-3, బృందావన్ కాలనీ, ఇందిరాకాలనీ, అచ్చయ్యనగర్) ప్రతినిధులు శంకర్‌మఠ్ కూరగాయల మార్కెట్, స్మార్ట్ మార్ట్ నుంచి శ్రీరామ్‌నగర్ బస్తీ వరకు జరుగుతున్న రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేసి స్థానికులను న్యాయం చేయాలని కోరుతూ అసోసియేషన్ కార్యదర్శి సత్తయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు సాగర్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటస్వామిగౌడ్, కోశాధికారి సీతారామ్‌లు సోమవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. రోడ్డు పనులు నత్తనడక నడుస్తున్నాయని, నెలల పాటు పనులు కాకుండా రోడ్డును బ్లాక్ చేయడం మూలంఆ ప్రజల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడుతోందని, వెంటనే ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా తనవంతు కృషి చేస్తానని, నూతనంగా నాలా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, సంబంధిత అధికారఉలతో సంప్రదింపులు జరిపి వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు.

## మల్లాపూర్ బ్యాంక్ కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం, జూన్ 12 ప్రభాతవార్త: మల్లాపూర్ బ్యాంక్ కాలనీలో వేస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సోమవారం అధికారులకుతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లో విరివిగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ప్రోత్సా హంతో నిరంతరం కృషి చేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ డిఈ రూపా,ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్‌పెక్టర్ భిక్షపతితో పాటు స్థానిక నాయకులు వెంకటేశ్వర్లు, మన్నెం, పైళ్ల ప్రవీణ్, అంజయ్య, ప్రభాకర్ రెడ్డి, శర్మ, శివ శంకర్, శ్రీనివాస్, భూమండ్ల శ్రీశైలం, మెండ రఘు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలి

**మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్**



రాజ్యాంగ పీఠిక ప్లెడ్జ్ చేయిస్తున్న విశారదన్ మహారాజ్

ధర్నాచౌక్, జూన్ 12, ప్రభాతవార్త: రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. సోమవార ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టీచ్ కాన్స్టిట్యూషన్ పేరుతో ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్‌పీ) ఆధ్వర్యంలో డీఎస్‌పీ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అధ్యక్షతన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. రాజ్యాంగాన్ని బోధించాలి, రాజ్యాంగాన్ని పఠించాలి, రాజ్యాంగాన్ని అందరికీ పంపిణీ చేయాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితో రాజ్యాంగ పీఠిక ప్లెడ్జ్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన ధర్నానుద్దేసించి నాగేశ్వర్ మాట్లాడుతూ ఏవృత్తిలో రాణించాలన్నా రాజ్యాంగం తప్పకుండా చదవాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాంగం అన్నది ఏ మతానికి సంబంధించినది కాదని, అదొక మహాగ్రంధమని, సమానత్వం, సామాజిక న్యాయం, మానవ సంబంధాలు అన్నీ రాజ్యాంగంలో పొందుపరిచారని గుర్తుచేశారు. మన బాధ్యత తెలియాలి అంటే రాజ్యాంగం తెలుసుకోవాలని సూచించారు. టీచ్ కాన్స్టిట్యూషన్ అన్నది ఒక పార్టీ నినాదం కాదని, అది భారత దేశ నినాదం కావాలని, అంబేద్కర్ జయంతి, వర్ధంతి పేరుతో దండలు వేసే నాయకులు రాజ్యాంగాన్ని చదివి, వచ్చి అంబేద్కర్‌కు దండలు వేయాలని, అదే ఆయనకు నిజమైన నివాళని అన్నారు. డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ గత 40 రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని మండలాలలో రాజ్యాంగాన్ని పంపిణీ చేయాలనే డిమాండ్‌తో నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాంతర పత్రిక ఎడిటర్ వరుణ్ కుమార్, డీఎస్‌పీ నాయకులు లక్ష్మణ్ మహారాజ్, దుర్గా ప్రసాద్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం గ్రేవ్ యార్డు స్థలాన్ని పరిశీలించిన మంత్రి

బేగంపేట జూన్ 12,ప్రభాతవార్త : బేగంపేట ముస్లీంలకు గడచిన 50 సంవత్సరాలు గా ఎవరైనా చనిపోతే పూడ్చేందుకు జాగా లేక సుదూర ప్రాంతానికి తీసికెళ్లలేక చాలా ఇబ్బందులు పడ్డారు. వారి ఇబ్బందులను తొలగిస్తూ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బేగంపేట లో ముస్లీంల గ్రేవ్ యార్డు కోసం 2ఎకరాల స్థలాన్ని కేటాయించేలా కృషి చేసారు. సోమవారం ఆ స్థలం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి జీహెచ్‌ఎంసీ కమీషనర్ లోకేష్ కుమార్ తో కల్సి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించేందుకు సరైన స్థలం లేక మృతదేహాలతో రోడ్లపై పెద్ద ఎత్తున ఆందోళణలు చేసిన సందర్బాలు అనేకం ఉన్నాయని తెలిపారు. అనేక ఇబ్బందులు పడుతూ వస్తున్నారని తెలిపారు. గతంలో ఈ ప్రాంతం నుంచి ప్రాతి నిధ్యం వహించిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిగా, మంత్రులుగా వ్యవహరించినప్పటికీ సమస్యను పరిష్కరించలేక పోయారని అన్నారు. అదే విధంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూలు అభివృద్ధి పనులకు అవసరమైన అన్ని రకాల ప్రభుత్వ అనుమతుల మంజూరు ప్రక్రియ పది రోజులలో పూర్తవుతుందని, ఈ సందర్భంగా తనను కలిసిన హైదరాబాద్ పబ్లిక్ స్కూలు యాజమాన్యానికి వివరించారు. మంత్రి వెంట కార్పోరేటర్ మహేశ్వరి, సిటీ ప్లానింగ్ ఆఫీసర్ దేవేందర్ రెడ్డి, ఆర్డీవో వసంత, ఈఈ సుదర్శన్, పబ్లిక్ స్కూలు బోర్డు వైస్ ఛైర్మన్ రఘురాం రెడ్డి, సభ్యులు ఫయాజ్ ఖాన్, వినోద్, స్థానిక ముస్లీం నాయకులు సలీం, ఆరిఫ్ ,వాహిద్, అబ్బాస్, అఖిల్, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీహరి, శ్రీనివాస గౌడ్, నరేందర్, శేఖర్ తదితరులు ఉన్నారు.



ముస్లీం గ్రేవ్ యార్డు కు కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి తలసాని

# నిరుపేదలకు సత్వర వైద్యంను అందిచేందుకే బస్తీ దవాఖానాలు

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని గంధంగూడలో బస్తీ దవాఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జూన్ 12 ప్రభాతవార్త : నిరుపేదలకు సత్వరంగా వైద్య సేవలు అందించేందుకే బస్తీ దవాఖానాలు ప్రారంభిస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్తీ దవాఖానాలో వైద్య చికిత్సలు, పరీక్షలు, మందులు అన్ని పూర్తి ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఈ దవాఖానాలు చాలా ఉపయుక్తంగా ఉంటున్నాయన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్య, వైద్యంను అందించేందుకు సీఏం కేసీఆర్ రేయింబవళ్లూ కష్టపడుతున్నారన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత సాగునీరు, తాగునీరు, పాఠశాలలు, ఆసుపత్రులు ఇలా అన్నింటిని ఆధునీకరిస్తూ, నిధులను పెద్ద ఎత్తున ఖర్చు పెడుతూ ప్రజల ఇబ్బందులను దూరం చేస్తున్నారని వివరించారు. అట్టడుగు వర్గాల ప్రజల కష్టాలను తొలగించేందుకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆసరా పించన్లు, రైతు బంధు, రైతు భీమా, కేసీఆర్ కిట్లు, కళ్యాణలక్ష్మీ వంటి పతకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ది రెండింటిలో మన రాష్ట్రం దేశంలోనే అగ్ర భాగా న నిలిచిందని ఇందుకు మనమంతా గర్వపడాలన్నారు. అడుగకుండానే అన్నీ మనకిస్తున్న సీఏం కేసీఆర్‌ను వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకుందామని, ఆయనకు అండగా నిలుద్దామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు తలారి చంద్రశేఖర్, తలారి పద్మావతి పాండు, అస్లాం, కో ఆప్షన్లు మలాకి రత్నం, సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, గోపాల్ ముదిరాజ్, నాగరాజు, రాజిరెడ్డి, సయ్యద్ ఖాజా, రజాక్, రాజు, సాయిబాబాగౌడ్, మల్లేష్ యాదవ్, రాజు నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వండగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఎకరాలకు 40వేలు ఇవ్వాలి

**టిపిసిసి ఎస్సీవిభాగం కన్వీనర్ తోట లక్ష్మీకాంతరావు**

హైదరాబాద్, జూన్ 12,ప్రభాతవార్త: రాష్ట్రంలో అకాల వర్షం, వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40వేల నష్టపరిహారం ఇవ్వాలని ,నష్టపరిహారాన్ని కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ (టిపిసిసి ) ఎస్.సివిభాగం కన్వీనర్ రైతు నాయకులు తోట లక్ష్మీకాంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇప్పటివరకు రైతు నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారు. ధరణి పోర్టల్ అస్తవ్యస్తంగా మారినా భూముల సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల సమస్యలపై సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాలవర్షం, వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతులపట్ల ప్రభుత్వం పట్టిం పులేనితనంతో వ్యవహరిస్తుందని, ఉదాసీన వైఖరిని అవలంభిస్తుందని, ప్రకటించిన 10వేల నష్టపరిహారం కూడా నేటికి రైతులకు అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎకరాకు సుమారు 30వేల నుంచి 35వేల వరకు పెట్టుబడి పెట్టి పండించిన పంటలల్లో దాదాపు 95శాతం పంటలు నష్టపోయారని ,మిగిలిన 5నుంచి 10శాతం రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేసినా నేటికి డబ్బులు ఇవ్వలేదన్నారు. ఫలితంగా వానాకాలం తొలకరి జల్లులు ప్రారంభమైనప్పటికీ తిరిగి వ్యవసాయం చేసేందుకు వారి వద్ద డబ్బుల లేవని దీంతో రైతులు తమ జీవనోపాధిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎంజెమార్కెట్ చౌరస్తా సమీపంలో అగ్నిప్రమాదం

అఫ్జల్‌గంజ్, జూన్ 12ప్రభాతవార్త: ఎంజె మార్కెట్ చౌరస్తా సమీపంలో ఓ టెంట్ హౌజ్‌సమీపంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటన బేగం బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. అమర్‌టెంట్ హౌజ్ ప్రమాద శాత్తు భారీ అగ్నిప్రమాదం సంభవించి లక్షలాది విలువ చేసే వస్తువులు బూడిదైనట్లు తెలిపారు. స్థానిక ప్రజలు ముందుగా అగ్నిమాపక దళానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం సంఘటనాస్థలానికి చేరుకుని ఫైరింజన్ల ద్వారా మంటలను ఆర్పివేసి అదుపులోకి తీసుకు వచ్చారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బేగంబజార్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కాగా ప్రమాద విషయం తెలుసుకున్న గోషామహల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్ వ్యాస్(బిలాల్)అక్కడి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకు న్నారు. బాధితులతో మాట్లాడి అందుకుంటామని హామి ఇచ్చారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ నాయకులు రామ్‌సాయి, యోగేష్, శైలేష్, పప్పు పాల్గొన్నారు.

## నందివాడ భీమారావు రచనొక్కటి వందపుస్తకాలతో సమానం

**సినీగీత రచయిత డా. సుద్దాల అశోక్‌తేజ**



పన్నీరు కన్నీరు నవలను ఆవిష్కరిస్తున్న అశోక్‌తేజ, సుధీర్‌కుమార్, భవానీదేవి, చీకోలు తదితర అతిథులు

రవీంద్రభారతి, జూన్ 12 ప్రభాతవార్త : ప్రముఖ సాహితీవేత్త నందివాడ భీమారావు ఎన్నో అద్భుతమైన పుస్తకాలను రచించారని, ఆయన రచనాశైలి చాలా గొప్పదన్న సుప్రసిద్ధ సినీగీత రచయిత డా. సుద్దాల అశోక్‌తేజ భీమారావు వ్రాసిన కథలు, నవలల్లో కథ, నవల తాలూకు సన్నివేశాలు, ప్రదేశం, ఉద్దేశంతోపాటు అనేకమంది మహానుభావుల మేధావుల జీవితాలను మథనంచేసి మధించి పొందిన వెన్నలాంటి అద్భుతమైన వాక్యాల్ని, సన్నివేశాల్ని గుర్తుంచుకొనే ప్రముఖ పదాలను, వాక్యాలను పొందుపరిచి వందపుస్తకాలను చదివిన అనుభవాన్ని ఒక్క పుస్తకం చదివితే లభించేలా ఉంటాయని కొనియాడారు. ప్రముఖ రచయిత డా. ఎల్.వి.సుధీర్‌కుమార్ సభాధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుప్రసిద్ధ సినీగీత రచయిత డా. సుద్దాల అశోక్‌తేజ గౌరవ అతిథులు ప్రముఖ రచయిత్రి డా. సి.భవానీదేవి, రంజని తెలుగు సాహితి సమితి పూర్వాధ్యక్షుడు చీకోలు సుందరయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : కొంతం దీపిక



మారేడ్‌పల్లి నెహ్రూ నగర్ పార్కులో సీనియర్ సిటిజన్లతో సమావేశమైన కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, జూన్ 12 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : నిరంతరం కృషి చేస్తున్నామని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. బిజెపి తలపెట్టిన జనసంపర్కు అబియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మోండా డివిజన్‌లోని మారేడ్‌పల్లి నెహ్రూ నగర్ పార్కులో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కాలనీల్లో, పార్కులలో ఉన్న సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏ.పరశరామ్, కొంతం నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



రేషనింగ్ అధికారికి వినతిపత్రం అందచేస్తున్న సాయిబాబా

ధర్నాచౌక్, జూన్ 12, ప్రభాతవార్త: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి. సాయి బాబా డిమాండ్ చేశారు. సోమవారం సికింద్రాబాద్ ఛీఫ్ రేషనింగ్ అధికారి బాలమయిదేవికి తెలంగాణ టీడీపీ నేతలతో కలిసి ఆయన వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ పప్పులు, నూనెలు, కూరగాయల ధరలు పెరిగి సామాన్యుడి జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి, ధరలను నియంత్రించి సామాన్యులను కాపాడాలని కోరారు. ప్రభుత్వాలు స్పందించకుంటే రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.బాలరాజ్‌గౌడ్, ప్రధానకార్యదర్శి పి.రవీంద్రాచారి, కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచదేశాల్లో ఇండియా ఫార్మా రంగంలో ముందువరుసలో ఉంది

**డా. టి.వి.నారాయణ**



విద్యార్థులకు జ్ఞాపికలను అందజేస్తున్న డా. ప్రభాశంకర్ తదితరులు

తార్నాక, జూన్ 12 ప్రభాతవార్త: ప్రపంచదేశాల్లో భారతదేశం ఫార్మరంగంలో ముందువరుసలో ఉందనిఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోషియేషన్ అధ్యక్షులు డా. టి.వి.నారాయణ పేర్కొన్నారు. తార్నాకలోని సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహావిద్యాలయ వార్షికోత్సవ వేడుకలు, ఐపిఏ..ఎస్‌ఎఫ్ ఎస్‌ఎన్‌వీపిఎంవి స్టూడెంట్స్ చాప్టర్ వేడుకలు సోమవారం స్థానిక మర్రికృష్ణారెడ్డి హాల్లో ఘనంగా జరుపుకున్నారు. వార్షికోత్సవ వేడుకతో హాల్ మొత్తం విద్యార్థులతో సందడిగా మారింది. ఫుల్ కుషిగా అమ్మాయిలు ఎంజాయ్ చేశారు. ఆటలు ఆడి పాడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ ఫార్మా స్యూటికల్ అసోషియేషన్ అధ్యక్షులు డా. టి.వి.నారాయణ హాజరై మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఫార్మసీ ఆవిర్భావంతో ఫార్మారంగం ఇంకా ముందు వెల్లడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం ఇండియన్ ఫార్మస్యూటిక్ అసోషియేషన్ తెలంగాణ రాష్ట్ర బ్రాంచ్ అధ్యక్షులు, ఎస్ఎన్‌విపిఎంవి ఛైర్మన్ డా.బి.ప్రభాశంకర్ మాట్లాడుతూ సమాజ ఆరోగ్య బధ్రతలో ఫార్మసీ విద్య పాత్ర ఎంతో ఉందన్నారు. త్వరలో నగరంలో ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్‌ను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ రంగంలో విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సంవత్సరంలో కాలేజీలో మరో మూడు పీజీ కొత్తకోర్సులను ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. విదేశీ యునివర్సిటీలతో ఎంవోయూ కుదుర్చుకున్నామని అధ్యాధునిక సౌకర్యాలతో ఇక్కడ విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని వెల్లడించారు. అనంతరం ఎస్ఎన్‌వీపిఎంవి గౌరవ అధ్యక్షులు వి. సాయినాథ్ శాస్త్రీ, ప్రిన్సిపల్ డా. టి.సరస్వతి జోష్నా, డైరెక్టర్ డా.ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయన్నారు. వివిధ విభాగాల్లో రాణించిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబీషన్ సొసైటీ ఉపాధ్యక్షులు అశ్విన్ మార్గమ్, ఫార్మసి కాలేజ్ అసోషియేషన్ అధ్యక్షులు టి.జయపాల్ రెడ్డి, ఫార్మసీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోషియేషన్ ఛైర్మన్ డా. కె.రామ్‌దాస్, సాయినాథ్ చారి, గన్నోజీతో పాటు పలువురు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సినీ నిర్మాత శంకుకు ఎస్పీబాలు ఆత్మీయ పురస్కార ప్రదానం



ఎస్పీబాలు ఆత్మీయ పురస్కారంతో శంకును సత్కరిస్తున్న వంశీరామరాజు, సాయిపావని

నాంపల్లి, జూన్ 12 ప్రభాతవార్త : విశ్వవిఖ్యాత గానగంధర్వుడు పద్మభూషణ్ డా. ఎస్.పి. బాలుసుబ్రహ్మణ్యం 77వ జయంతిని పురస్కరించుకొని ప్రముఖ సినీనిర్మాత శంకుకు ఎస్పీ బాలు ఆత్మీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. స్వరమాధురి సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సాయిపావని నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వంశీ ఇంటర్నేషనల్ అధినేత కళాబ్రహ్మ, శిరమణి వంశీరామరాజు ఇతర అతిథులతో కలిసి శంకును ఘనంగా సన్మానించి ప్రసం గిస్తూ బాపు దర్శకత్వంలో రాజేంద్రప్రసాద్ కథానాయకుడిగా నటిం చిన మిస్టర్‌పెళ్ళాం చిత్రనిర్మాత శంకును ఎస్పీ బాలు పుర స్కారంతో సత్కరించడం, ముఖ్యంగా సినీ నిర్మాతను గుర్తుపెట్టుకొని, ప్రత్యేకంగా గుర్తించి పురస్కారం బహూకరించే గొప్ప సం స్కారం స్వరమాధురి సంస్థకు, అధ్యక్షురాలు సాయిపావనికే దక్కిందని సంస్థ సేవలను కొనియాడారు. పాడుతా తీయగా కార్యక్రమం ద్వారా ఎంతోమంది చిన్నారులను గాయకులుగా పరిచయంచేసి వారు గొప్ప గాయకులు ఎదగడానికి విశేష కృషిచేసిన, విశ్వవిఖ్యాత గాయకుడు ఘంటసాల వారసుడిగా తెలుగు పాటకు ప్రాణం పోసిన కళామతల్లి గంధర్వగాయకుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యంకు భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో అనేకమంది వర్ధమాన గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంను గుర్తుచేసుకుంటూ ఆణిముత్యాల్లాంటి పాటలతో ఆయనకు స్వరనీరాజనం కావించారు.

## కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసిన పాతబస్తీ బిజెపి నాయకులు



కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసిన పాతబస్తీకి చెందిన సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్, జూన్ 12 ప్రభాతవార్త : కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జి.కిషన్‌రెడ్డి, లక్నోకు చెందిన శ్రీ స్వామి సారంగ్ గ్లోబల్ ఫీస్ ఫౌండేషన్ డైరెక్టర్ కనక్ మోహిల్లీని నాంపల్లిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పాతబస్తీ చార్మినార్ నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ కలిశారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 12 ప్రభాతవార్త : బేగంబజార్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మధు కథనం ప్రకారం.. బేగం బజార్‌కు చెందిన దుర్గాదేవి యాదవ్ (48) ఆదివారం రాత్రి తన భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై జల్‌పల్లి నుంచి లక్ష్మీగూడ ప్రాంతం వైపు వస్తున్నారు. అదే సమయంలో ఓ కంటైనర్ దుర్గాదేవి యాదవ్ ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో అక్కడకక్కడే దుర్గాదేవి మృతి చెందింది. సోమవారం దుర్గాదేవి మృత దేహానికి పోలీసులు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాదానికి కారుకుడైన కంటైనర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 23నుంచి 25వరకు హైటెక్స్‌లో వెల్‌నెస్ ఎక్స్‌పో

**ప్రారంభించనున్న వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు**





ఎక్స్‌పో బ్రోచర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

హైదరాబాద్, జూన్ 12,ప్రభాతవార్త: మరోఅద్భుత కార్యక్రమానికి భాగ్యనగరం వేదిక కానుంది. ఆరోగ్యంపై అవగాహన కల్పించే ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులను ఒకేగొడుగు కిందుక తెచ్చే స్వాస్థ్య ఆయుష్ అండ్ వెల్‌నెస్ ఎక్స్‌పో 2023 మూడు రోజులపాటు జరగనుంది. హైటెక్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జూన్ 23నుంచి 25వరకు ఈకార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీనికి వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించన్నారు. ఈమేరకు సోమావారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల నిర్వాహకులు మాట్లాడుతూ గ్లోబల్ ఆయుష్‌ను ఒకే గొడుగు కిందకు చేర్చడమే ఈఎక్స్‌పో ఉద్దేశమన్నారు. ఆయుర్వేదం, యోగా నేచురోపతి, యునాని ,సిద్ధ, హోమియోపతికి సంబంధించినవన్నీ ఇందులో లభించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఫణిశ్రీ కొంటె, డాక్టర్ సత్యనారాయణ దోర్నాల, డా.సునీత గ్రేస్, డా.కల్పన, డా.సత్యదీప, డా.వైదేహీ, డా.కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నీతి బోధనలు సుమతీ శతక పద్యాలు

**సీబీఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ**

చిక్కడపల్లి, జూన్ 12 ప్రభాతవార్త: కలకంఠి కన్నీరు వొలికిన సిరి ఇంట నుంట నొల్లదు, కనకపు సింహాసనమున శునకంకూర్చుండిన, అడిగిన జీతంబియ్యని, వంటి పద్యాలలో కుటుంబ, సామాజిక విలువలు చాటిన పద్యప్రచారకులు బద్దెన సుమతీ శతకం పద్యాలు నీతి బోధనలు అని సీబీఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ అన్నారు. సోమవారం శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో భాగంగా త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన పద్యప్రచారకులు బద్దెన జయంతి సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ నాగమారుతిశర్మ మాట్లాడుతూ 13వ శతాబ్దికి చెందిన బద్దెన అసలు పేరు భద్రభూపాలుడు' అని కాకతీయ రుద్రమదేవి సామాంతరాజుగా వారని చరిత్ర చెబుతోందని అన్నారు. నాటి సామాజిక, రాజకీయ, కుటుంబ, కుటుంబ వ్యవస్థల ప్రభావం బద్దెన సుమతీ శతక పద్యాలపై ఉందని వివరించారు. ఈ పద్యాలు నేటికి సాదృశ్యమెనని, నేడు శతక పద్యాలు ప్రాధమిక విద్యాసంస్థలలో బోధించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీవీఆర్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి, స్వరకిన్నెర చింతపూడి త్రినాథరావు, గాయనీ, హైకోర్టు న్యాయమూర్తి తోటశ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని అసెంబ్లీ స్థానాల్లో వడ్డెర కులస్తులు పోటీ చేస్తాం

**తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు**



ప్రసంగిస్తున్న తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమలు

చిక్కడపల్లి, జూన్ 12 ప్రభాతవార్త: రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు పేర్కొన్నారు. వడ్డెర కులస్తుల జాబితాను ప్రభుత్వానికి అందించడానికి, వడ్డెర సమగ్ర సర్వే చేపడుతున్నట్లు వివరించారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో శివరాత్రి అయిలమల్లు మాట్లాడారు. మన హక్కులను సాధించుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలో సుమారు 40లక్షలపైగా ఉన్న వడ్డెర కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుర్తించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న వడ్డెర కులస్తుల ఎజెండా ఒకటేనని, బీసీ వర్గం నుంచి తొలగించి ఎస్టీ వర్గంలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌గౌరవ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్, వైస్‌చైర్మన్ గండికోట కుమార్, ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం, శివరాత్రి వెంకటేష్, మంజులనగేష్, కోశాధికారి దండుగుల తిరుపతి, కార్యదర్శి శివరాత్రి తిరుపతి, ప్రచార కార్యదర్శి దండుగల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.





నందకిషోర్ వ్యాస్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన బిజెపి కార్యకర్తలు

## బిఆర్‌ఎస్ పార్టీలో చేరిక

బేగంబజార్, జూన్ 12 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు చేరుతున్నట్లు గోషామహల్ నియోజక వర్గం బిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ అన్నారు. ఈమేరకు గౌలిగూడ చెందిన కొంత మంది క్రియాశీల బిజెపి కార్యకర్తలు బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ యాదవ్, శైలేష్‌కుమార్, స్థానిక నాయకులు విష్ణు వర్ధన్, జగదీష్, రాజాయాదవ్, రామ్‌యాదవ్ పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన నాయకులు



ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి మొక్కను అందచేస్తున్న బిఆర్‌ఎస్ యువ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్

అఫ్జల్‌గంజ్, జూన్ 12 ప్రభాతవార్త: గోషామహల్ నియోజక వర్గం బిఆర్‌ఎస్ యువ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్ యాదవ్ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం ప్రగతి భవన్‌లో ఆశీష్‌కుమార్‌యాదవ్ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి మొక్కను అందచేశారు.

**భారతీయ కళాసంప్రదాయాలు బంగారు మకుటాలు**

చిక్కడపల్లి, జూన్ 12 ప్రభాతవార్త: ప్రాచీనకళలైన సంగీత, నృత్య, అభినయ భావ సౌందర్యాలకు భారవతావనిలో గొప్ప స్థానం ఉంటుందని జ్ఞానసరస్వతి సంగీత, నృత్య సంస్థ అధినేత్రి, నృత్యగురువు వాణీరమణ అన్నారు. కాలక్రమేనా సామాన్య ప్రజలకు కూడా అర్ధమయ్యే శైలిలో ఈ కళలకు విస్తృత ప్రచారం పొందాయని అన్నారు.


**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client **Syed Mohammed Jaweed S/o Syed Noor Mohammed,** aged 67 years, H.No. 16-8-78, Chanchalguda, Hyderabad presently residing at 16-3-837, Chanchalguda, Hyderabad, (Aadhar No.8523 5631 3041), he claiming that he is the absolute owner and possessor of the Open Plot No. 831 in the sub divisions comprising in survey No's: 530, 533, 524, 525, 531 532, 540, 541, 542, 547, 537, 538, 529 & 539, admeasuring 311 Sq.Yards situated at Nadergul Village & Gram Panchayat, Hayat Nagar Taluk, Ranga Reddy District having purchased the same from K.Anji Reddy and others through Regd Sale deed Document No. 6154 Of 1983, dated 22.09.1984, Registered at SRO,Hayath Nagar. My client further informed that while Shifting his Residence from H.No. 16-8-78 to 16-3-837, Chanchalguda, Hyderabad, he lost the Original Sale Deed Document No. 6154 Of 1983, dated 22.09.1984, Registered at SRO, Hayat Nagar, Ranga Reddy District pertaining to the above plot and he has searched all possible places but his efforts are put in vain.
If any person/s found or trace the above original document, kindly return to my client or my office at below mentioned address and if any person/s misuse the said document same shall be treated as null and void and liable to prosecute as per the law and also liable for all the costs and consequences arising thereof.

**CH. MOHAN,** B.A, LLM,
**Advocate,**
Flat No.702, "C" Block,
TNR Sulakshana Apartments,
Laxmi Narasimhapuram, Sagar Road,
Hastinapuram, Hyderabad-500079.
**Cell: 9000 5000 33.**



**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH). A.B.R.C.F. NO. 336 OF 2020**

Between :
**M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.** FKBT24J-19, KHAIRATHABAD BRANCH **...DISPUTANT**
AND
**Mr. S. Harmender Singh & OTHERS ...OPPONENT**

To,
1. **Mr. Harmender Singh Sardar,** S/o. Maneet Singh, aged about 26 years, Occ: CSE-d-D-Processing, Emp Code. 44037398, HSBC Electronic Data Processing India Pvt Ltd., R/o. H.No. 7-1-404/1, Sanjeeva Reddy Nagar Near New Gurdwara, Ameerpet, Hyderabad, Telangana.
2. **Mrs. Baljeet Kour,** W/o. Jaspur Singh, aged about 54 years, Occ; Senior T.O.A Staff No.6785, Bharat Sanchar Nigam Ltd, R/o. H No. 7-1-302/534, BK Guda, Balkampet, Ellammagudi, Ameerpet, Hyderabad, Telangana.
3. **Mr. Srinivasa Rao Inakollu,** S/o. Hanumantha Rao I, aged about 54 years, Occ: Head Master, Emp Id. 2602644, Kanya Gurukul High School, R/o. H.No.48/77/3, Papaiah Yadav Nagar, Chintal, Hyderabad, Telangana.
4. **Mr. Kakkerla Vamshi,** S/o. Veeru Kumar K. Aged about 36 years, Occ: Retail Branch Banking, Emp Code. V7474 HDFC Bank, R/o. H.No.7-1-404/1, Ameerpet, Hyderabad, Telangana.
5. **Mr. Abdul Naomoddin Mohammad,** S/o. Abdul Kuddus Mohd, aged about 34 years, OCC; BusineesAhura Enterprises, R/o.H No. SD 556, Shivaji nagar A Zone Ramakrishnapur, Mandamarri, Adilabad, Telangana.
6. **Mrs. Reeth Kaur,** W/o. Manjeet Singh, aged about 46 years, Occ; Housewife, R/o. H.No.7-1-404/1, Ameerpet, New Gurudwara Ameerpet, Hyderabad, Telangana. Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs.1,92,396/-**. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **27-06-2023 at 03:00 PM** filing which the matter will be decided exparte in accordance with law.

By order of the court.
**B. SRIHARI,**
**ADVOCATE,**
**HYDERABAD.**

# మాసాబ్‌చెరువులో అక్రమంగా మట్టి నింపి కబ్జాకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదు : ఎమ్మెల్యే మంచిరెడ్డి



మాసాబ్ చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి ఇతర పార్టీల నాయకులు

**తుర్కయంజాల్, జూన్ 12 ప్రభాతవార్త:** తుర్కయంజాల్‌లోని మాసాబ్‌చెరువులో అక్రమంగా మట్టి నింపి కబ్జాకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాకోరులు ఎంత టివారైనా వదిలిపెట్టబోమని, చెరువును కాపాడేందుకు తమవంతు ప్రయత్నం చేస్తామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాసాబ్‌చెరువు సర్వే నెంబర్లు 205, 137లో మట్టి నింపిన రెండు ప్రాంతాలను ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి కిషన్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులో పెద్ద ఎత్తున అక్రమంగా మట్టిని డంప్ చేస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారంటూ ప్రశ్నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అతిపెద్ద చెరువుల్లో మాసాబ్ చెరువు ఒకటని, దీన్ని కాపాడేందుకు అన్ని విధాలా కృషి చేస్తామన్నారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు కోర్టులో స్టేలు తీసుకొచ్చి మట్టిని డంప్ చేశారన్నారు. మంగళవారం హెచ్ఎండీఏఅధికారులు చెరువు పరిశీలనకు వస్తారని చెప్పారు. హెచ్ఎండీఏ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లి కోర్టులో కౌంటర్ దాఖలు చేసి చెరువును పరిరక్షించేందుకు చొరవ తీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ రహదారికి పక్కనే చెరువు ఉండటంతో కబ్జాకోరుల కన్ను దీనిపై పడిందని, అక్రమంగా మట్టిపోసి కబ్జాచేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సర్వే నెంబర్ 137లో రోడ్డు కోసం పెద్ద ఎత్తున మట్టిని నింపినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు, ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మట్టిని పోసినవారితోనే తిరిగి తీసి వేయించాలని, దీనికోసం అయ్యే ఖర్చు మొత్తం వారేభరించేలా చూడాలన్నారు. అమాయక రైతులపై కేసులు పెట్టారని, అసలు దోషులను వదిలిపెట్టారని, వారిపై వెంటనే కేసులు బుక్ చేయాలని ఆదేశించారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇకపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, ముత్యంరెడ్డి, సామ సంజీవ రెడ్డి, చెరువు దశరథం, పరిరక్షణ సమితి నేతలు బచ్చిగళ్ల రమేష్, అరుణ్ కుమార్,కొంతం యాదిరెడ్డి, రొక్కం చంద్రశేఖర్‌రెడ్డి, కోసికే ఐలయ్య, రావుల వీరేశం, జితేందర్, గుండ్ల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కల్యాణ్‌నాయక్, విజయానంద్‌రెడ్డి, గుండా ధన్‌రాజ్, మోహన్‌గుప్తా, మేతరి శంకర్, కొండ్రు శ్రీనివాస్, రొక్కం ప్రభాకర్‌రెడ్డి, నారని శేఖర్‌గౌడ్, బొక్క గౌతంరెడ్డి, కొండ్రు శ్రీనివాస్, వినోద్‌గౌడ్, శ్రీకాంత్‌చారి, కమిషనర్ సాబేరి ఆలీ, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మిమోసపోవద్దు : తహసీల్దార్

**నేరెడ్‌మెట్, జూన్ 12 ప్రభాతవార్త :** కులం, ఆదాయం, నివాస సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు బ్రోకర్ల చేతిలో మోసపోవద్దని మల్కాజిగిరి తహసిల్దార్ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ మేరకు ఆయన తహసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రభుత్వం కులవృత్తి చేసుకునే వారికి రూ.లక్ష రూపాయల నగదు పనిముట్ల కోసం అందించే పథకాన్ని ప్రవేశపెట్టడంతో ప్రజలు నివాసం, ఆదాయం, కుల దృవీకరణ పత్రాలను పొందేందుకు అధిక సంఖ్యలో ప్రజలు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటున్న నేపథ్యంలో దళారులు ప్రలోభపెట్టి అధిక మొత్తంలో డబ్బులు దండుకుని మోసం చేస్తున్నారని దళారులను నమ్మి మోసపోవద్దని మల్కాజిగిరి తహసిల్దార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో అన్ని రకాల సర్టిఫికెట్లను త్వరగా ఇచ్చేందుకు అధిక ప్రాధాన్యత అధారంగా జారీ చేస్తున్నామని చెప్పారు. ఏదైనా మీసేవా కేంద్రంలో లేదా మధ్యస్థ వ్యక్తులు, బ్రోకర్లు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసం చేస్తున్నారని తమకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజలు దళారులను నమ్మిమోస పోవద్దని తహసిల్దార్ వెంకటేశ్వర్లు సూచించారు. పాఠశాలలు తిరిగి ప్రారంభాన్ని దృష్టిలో ఉంచుకొని ధరఖాస్తు చేసుకున్నవారికి కుల, నివాస, ఆదాయ సర్టిఫికెట్లను త్వరితగతిన ఇచ్చేందేకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దళారులు మీ చెంతకు వస్తే తమకు ఫిర్యాదు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## బాల కార్మికులు ఆధునిక సమాజానికి ముప్పు : సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా

**హయత్‌నగర్, జూన్ 12 ప్రభాతవార్త:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలమేరకు బాల కార్మికుల వ్యతిరేకం దినోత్సవం సందర్భంగా హయత్‌నగర్ జడ్పీ హై స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరా, న్యాయవాది రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల కార్మికులు పిల్లల్లో చట్టవిరుద్ధంగా ఉపాధి కల్పించే సాధారణ రంగాల్లో ఒకటి. కొత్తతరాల ఉజ్వల భవిష్యత్తును, దేశ భవిష్యత్తును రక్షించడానికి, సురక్షితంగా ఉంచడానికి బాల కార్మిక వ్యవస్థను నిషేధించాల్సిన అవసరం ఉందని, నేటిపిల్లలు దేశానికి భవిష్యత్తు నాయకులవుతారన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలో చదువుకోవడానికి ప్రోత్సహించాలన్నారు. బాల కార్మికులకు పూర్తిగా దూరంగా ఉంచాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : ఎంపి బీబీ పాటిల్

**మలక్‌పేట, జూన్ 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందనన్నారు. హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఉత్సవాలను శాంతియుత వాతవరణంలో నిర్వహించుకోవాలన్నారు. సిఎం కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.

## ప్రభాకర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి : బేతి



విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు

**కుషాయిగూడ, జూన్ 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలకు సహకరిస్తున్న తెలంగాణ ఉద్యమ నేత ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, జోన్ల ప్రభాకర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకొని స్తోమత కలిగిన ప్రతి ఒక్కరూ ఇతరులకు సహకారం అందించాలని ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభాకర్‌రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భేతి హాజరై మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీతోపాటు పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులతో ప్రతిభ కనబరిచిన షమీంకు 5 వేలు, సుమయకు 3వేలు, నవ్యకు 2వేల రూపాయల నగదు బహుమానాన్ని అందజేశారు. అనంతరం విద్యార్థుల క్రీడలకోసం సరైన గ్రౌండ్ వసతి లేదని ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయురాలు శోభ, వనం విజయ్ కుమార్‌లు చేసిన విజ్ఞాపనకు స్పందించిన ఎమ్మెల్యే పాఠశాల పక్కనే ఉన్న స్థలాన్ని చదును చేసి అందుబాటులోకి తీసుకురావాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సామ్యూల్, బిఆర్ఎస్ నాయకులు సీనియర్ బొడిగె రాజు, జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు దప్పుగిరి బాబు, నాయకులు ఎంపల్లి పద్మారెడ్డి, గరిక సుధాకర్, కడియాల బాబు, గంప కృష్ణ, కడియాల రమేష్ బాబు, రెడ్డినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీసులకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌దే: సబితారెడ్డి



తెలంగాణ రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి : పక్కన డిసిపి సాయిశ్రీ, ఎసిపి పురుషోత్తంరెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జూన్ 12 ప్రభాతవార్త:** దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర విద్యాశాఖమంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్ల పరిధిలో మీర్‌పేట్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ 5కె రన్‌ను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సబితాఇంద్రారెడ్డి జెండాఊపి ప్రారంభించి త్రివర్ణబెలూన్లను వదిలారు. బడంగ్‌పేట్ మున్సిపల్ మైదానం నుండి ప్రారంభమైన రన్ మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ చౌరస్తావరకు సాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పోలీసులకు దేశంలో ఎక్కడాలేని విధంగా ఆధునిక వాహనాలు, ఇతర సౌకర్యాలను కల్పించారని వెల్లడించారు. మంత్రి ప్రారంభించిన తెలంగాణ రన్‌కు విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ, కందుకూరు డివిజన్ ఆర్డీఓ సూరజ్‌కుమార్, వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి, మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బడంగ్‌పేట్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్యగంటి అర్జున్, బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్ల బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, అర్కల కామేష్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, పోలీసులు, యువకులు పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణానికి సహకరిస్తా: అరుణ

**సైదాబాద్, జూన్ 12 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ ఆస్మాన్‌ఘడ్‌లోని అమ్మవారి మందిరపునర్నిర్మాణానికి తన పూర్తి సహకారం అందిస్తానని కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతర o స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. భారీ చెట్టు వేళ్ల వల్ల దేవాలయగోడలు పగుళ్లు వస్తున్నాయని స్థానికులు కార్పొరేటర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేవాలయ పునర్నిర్మాణానికి తన పూర్తి సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## పోలీసు వారి ఆధ్వర్యంలో 2కె రన్



రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

**మల్కాజ్‌గిరి, జూన్ 12 ప్రభాతవార్త:** దశబ్ది ఉత్సవాలు సందర్భంగా పోలీసు వారి ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమం మల్కాజ్‌గిరి చౌరస్తా గాంధీ పార్కు నుండి సఫిల్‌గూడ మిని ట్యాంక్ బండ్‌వరకు రన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసి రాజు, సిఐలు రవికుమార్, నాగరాజు, ట్రాఫిక్ సిఐ సుదీర్ కృష్ణ, కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీత రాముయాదవ్, రాజ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, జిఎన్‌వి సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, రాము యాదవ్, ఉపేందర్‌రెడ్డి, సంతోష్ రాందాస్, బాబు, సత్యనారాయణ, సూరి, పివి సత్యనారాయణ, నరేష్ కుమార్, కన్నా తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం : మేయర్



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అమరేందర్‌రెడ్డి, పారిజాత తదితరులు

**సరూర్‌నగర్, జూన్ 12 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ గ్రీన్ రాయల్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా హాజరైన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డితో కలిసి టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి పార్టీ ఆఫీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, పార్టీ నాయకులు బాల్‌నింగని జంగయ్య, రిమాసద్, మక్సూద్, మహమూద్, అహ్మద్ బామ్, అఫ్జల్, వంగేటి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని శక్తులు ఎదురొచ్చిన విజయం సాధిస్తాం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి

**వనస్థలిపురం, జూన్ 12 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులే తిరిగి నన్ను గెలిపిస్తాయని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేసారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 200మంది యువకులు బిఎన్‌రెడ్డినగర్ ఆటో స్టాండ్ వద్ద ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులకు ఎమ్మెల్యే గులాబీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులైన యువత పెద్దఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి పనులను ఇతర రాష్ట్రాలు చూసి ఆచరిస్తున్నాయని, దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా తెలంగాణ నిలుస్తుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో స్విమింగ్ పూల్‌లను నిర్మాస్తానని, ఎల్‌బినగర్‌లో జరిగిన అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. నియోజకవర్గంలో 118 జిఓ ద్వారా చివరి ఇంటి యజమానికి ప్రొసీడింగ్స్ వచ్చు వరకు తాను అండగా ఉంటారన్నారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, సకల జనం మెచ్చిన నేత కెసిఆర్ అని ఆయన పేరు వింటేనే బిజెపి పార్టీలకు వణుకు పడుతుందన్నారు. వచ్చేఎన్నికలలో ముచ్చటగా మూడవసారి విజయం సాధించి కెసిఆర్ చరిత్ర సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేసారు. ఎల్‌బినగర్‌లో ఎన్ని శక్తులు ఎదురైన తన విజయాన్ని ఆపలేరని, దుష్టశక్తులకు ఎదుర్కొని విజయం సాధిస్తామన్నారు. రాష్ట్ర నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, అనిల్‌చౌదరి, ముద్ద కళ్యాణ్, గంగం శివశంకర్, జక్కిడి రఘువీర్‌రెడ్డి, సతీష్‌చౌదరి, రమేష్‌నాయుడు, పార్టీలో చేరిన యువకులు పాల్గొన్నారు.

# ఖిల్లామైసమ్మ దేవాలయం ఆవరణలో మరో దేవత వెలిసింది

### కబ్జా కుట్రలో భాగంగానే విగ్రహం ఏర్పాటు : కాలనీవాసులు - 24 గంటల్లో తొలగించాలని పోలీసుల హెచ్చరిక



విగ్రహం ఏర్పాటు చేసిన వారితో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, (ఇన్‌సెట్‌లో అమ్మవారి విగ్రహం)

**ఎల్.బి.నగర్, జూన్ 12 ప్రభాతవార్త :** ఖిల్లామైసమ్మ దేవాలయం ఆవరణలో మరో అమ్మవారు వెలిసింది. ఆర్కేపురం డివిజన్‌లోని పురాతన దేవాలయమైన ఖిల్లామైసమ్మ దేవాలయం ప్రహరీలో నాలుగు రోజుల క్రితం ఓ అమ్మవారిని కొందరు వ్యక్తులు అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా ప్రతిష్టించారు. తెల్లవారేలోపు అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి పూజలు కూడా చేశారు. అయితే దేవాలయం పరిధిలో ఉన్న స్థలాన్ని కబ్జా చేయడంలో భాగంగానే విగ్రహాన్ని ఏర్పాటు చేశారని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. దేవాలయాన్ని పరిరక్షించడంలో భాగంగా మంత్రి సబితాఇంద్రారెడ్డి నిధులు కేటాయించడంతోపాటు దేవాలయాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా దిశ నిర్దేశణ కూడా చేశారు. మంత్రి దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సమయంలో ఆ స్థలంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటుచేసి కబ్జా ప్రయత్నాలు చేస్తున్నారంటూ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పురాతన దేవాలయం అభివృద్ధి తోపాటు పూర్తి స్థలాన్ని కాపాడేందుకు మంత్రి చేస్తున్న కృషికి చేయూతను ఇవ్వాల్సిన వారే కబ్జాకు కారకులని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అయితే దేవాలయం స్థలాల్లో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి కబ్జా చేసేందుకు కుట్ర జరుగుతోందని దేవాలయం స్థలాన్ని కాపాడాలని మంత్రి సబితాఇంద్రారెడ్డి, దేవాదాయ శాఖ, చైతన్యపురి పోలీసులకు దేవాదాయ శాఖ ఈవో సుబ్రహ్మణ్యం, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఫిర్యాదు కూడా చేశారు. కాగా విగ్రహం ఏర్పాటు చేసిన స్థలంలో సోమవారం ఉదయం పూర్తిగా శుభ్రం చేస్తుండంతో దేవాదాయ శాఖ, స్థానిక కాలనీవాసులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక కాలనీ సంక్షేమ సంఘం ఫిర్యాదు మేరకు సోమవారం ఎల్బీనగర్ ఏసిపి శ్రీధర్‌రెడ్డి నేతృత్వంలో సిఐ ఇతర పోలీసు సిబ్బంది ఖిల్లామైసమ్మ దేవాలయం వద్దకు వచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా విగ్రహాలు ఎలా ఏర్పాటు చేస్తారంటూ పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల్లో విగ్రహాన్ని తొలగించాలని లేనిపక్షంలో విగ్రహం ఏర్పాటుచేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పండ్ల వ్యాపారస్తులతో ఇబ్బందులు తొలగించాలి



కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జూన్ 12 ప్రభాతవార్త :** చైతన్యపురి డివిజన్ ప్రభాత్‌నగర్ కాలనీ ఎలిమినేటి మాధవరెడ్డి కమ్యూనిటి హాల్ సోమవారం పరిసర కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ గోడను అనుకొని ఉదయం పండ్ల వ్యాపారం చేసేవారు రోడ్డును ఆక్రమించుకొని దారిగుండా నడవడానికి కూడా దారి ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. పండ్ల వ్యాపారస్తుల కారణంగా కాలనీలో రోజురోజుకు సమస్య జటిలమవుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ట్రాఫిక్ పోలీస్ అధికారులతో ఈ సమస్య గురించి వివరించి పరిష్కరించాలని సూచించామన్నారు. వ్యాపారస్తులు కాలనీ లోపలికి రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అందుకు కాలనీవాసులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో పండ్ల మార్కెట్‌లో నిర్మించే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వల్ల ఎవరికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమణరెడ్డి, గట్టుశ్రీను, సుధాకర్, జయశ్రీ, తోట మహేష్‌యాదవ్, నాగలక్ష్మి, నరేష్, సుభాష్, విజయ్, అనురాధ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## క్రీడల్లో మంచి పట్టు సాధించి ప్రావీణ్యతను పెంపొందించుకోవాలి : ఉప్పల

**ఎల్.బి.నగర్, జూన్ 12 ప్రభాతవార్త :** క్రీడల్లో మంచి పట్టు సాధించి ప్రావీణ్యతను పెంపొందించుకోవాలని రాష్ట్ర పర్యటక శాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. ఆదివారం జైపురికాలనీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల శ్రీనివాస్ హాజరై వేసవి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జైపురికాలనీ అధ్యక్షులు శ్యామల యాదగిరి, లక్ష్మణ్‌గౌడ్, సాయిబాబా దేవాలయం వ్యవస్థాపకులు రాములుగౌడ్, ధనంజయగుప్త, భాస్కర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు శివకుమార్, అశోక్, యాదిలాల్, లక్ష్మణ్, సతీష్, రమేష్, దినేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం:చెకోలేకార్



జోడో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెకొలేకార్, కార్పొరేటర్ విజయారెడ్డి

**మలక్‌పేట, జూన్ 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నాంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ పి.విజయారెడ్డితో కలిసి సోమాజీగూడ డివిజన్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంకోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేస్తుందనన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. సిఎం కెసిఆర్ తన మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్‌ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా భద్రత నేరాలపై అవగాహన సదస్సు : మురుకుంట్ల అరవింద్‌శర్మ

**ఎల్.బి.నగర్, జూన్ 12 ప్రభాతవార్త :** సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటలకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ తెలిపారు. ఉత్సవాలలో భాగంగా రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన సదస్సు జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు.

## వచ్చే ఎన్నికల్లో బిజెపికే అధికారం: అందెల

**సరూర్‌నగర్, జూన్ 12 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడ బృందావన్ కాలనీ, వినాయకనగర్ తదితర కాలనీల్లో పర్యటించి కాలనీ సంఘాలు, స్థానికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. అంతకు ముందు ఆయన కేంద్ర పథకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి మధుసూదన్‌రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌చారి, హేమంత్‌రెడ్డి, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపనుల్లో నాణ్యత పాటించాలి : శ్వేత



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 12 ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. బృందావన్‌కాలనీలో సిసిరోడ్డు నిర్మాణపనులు ప్రారంభించిన అనంతర o కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలలో కనీస సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జంగారెడ్డి, నరసింహారెడ్డి, రఘునాథ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి : శ్రీవాణి

**ఎల్.బి.నగర్, జూన్ 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ పేర్కొన్నారు. వేసవి సెలవుల అనంతరం పునఃప్రారంభమైన సందర్భంగా సోమవారం ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కార్పొరేటర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకుల అంజన్‌కుమార్, బి.సురేష్ పాల్గొన్నారు.

## శివసుధీర్‌శర్మకు అవార్డు రావడం అభినందనీయం

**ఎల్.బి.నగర్, జూన్ 12 ప్రభాతవార్త :** ప్రతిభ ఉన్నవారికి తప్పనిసరిగా ఆ రంగంలో గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారి ద్వారా కొత్తపేట మారుతీనగం శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయ ప్రధానార్చకుడు, బ్రహ్మశ్రీ శివసుధీర్‌శర్మకు జ్యోతిష్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గౌరవ డాక్టరేట్ లభించడంతో ఎమ్మెల్యే శివసుధీర్‌శర్మను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో నాగలక్ష్మి, నరేందర్‌రెడ్డి, సుభాష్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : నరసింహగుప్తా

**ఎల్.బి.నగర్, జూన్ 12 ప్రభాతవార్త :** డివిజన్లోనే సమస్యలు పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు చేపడతామని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహగుప్తా పేర్కొన్నారు. చైతన్యపురిడివిజన్ మారుతినగర్, సత్యనారాయణపురంకాలనీలలో ఉన్న పలు సమస్యలను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. అధికారులను పిలిపించి ఇండ్లకు అడ్డుగా ఉన్న వృక్షాలను తొలగింప చేశారు. మ్యాన్ హోల్ పగిలిపోవడంతో నూతన మ్యాన్ హోల్ను ఏర్పాటు చేశారు. నూతన విద్యుత్తు స్తంభాలను మంజూరు చేయించి కొత్తవి వేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు సాయికుమార్, శ్రీకాంత్, జంగయ్య, మారుతినగర్ అధ్యక్షకార్యదర్శి కృష్ణమూర్తిగౌడ్, ప్రభాకర్, బిజెపి నాయకులు శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గిరిజన బంధు పథకాన్ని ప్రకటించాలి

**ఎల్.బి.నగర్, జూన్ 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గిరిజన బంధు పథకాన్ని వెంటనే ప్రకటించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రామావత్ పాండునాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మూడవత్ గోపినాయక్‌లు డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గిరిజనులకు గిరిజన బందును తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అమలు చేయకపోవడం పట్ల ఈనెల 16న ఎల్‌బినగర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో యల్‌బినగర్‌లో ఉన్న గిరిజనులు, గిరిజన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.